అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి 1
శనివారం 25 మార్చి 2023

ఘనంగా పోషణ పక్వాడా

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండలంలోని మైలారం నసురుల్లాబాద్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారంపై వ్యాసరచన పోటీలు, క్విజ్, పెయింటింగ్, పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు మంచి ఆరోగ్యం, పోషకాలు కలిగిన ఆహారం, పరిశుభ్రతపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అవగాహన కల్పించారు. అలాగే విజేతలుగా నిలిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీర్కూర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుమలత, మైలారం సర్పంచ్, యశోద మహేందర్, వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించుకుని పూర్తి దశకు వచ్చిన 59 మంది లబ్దిదారులకు సర్పంచ్ సాయరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఒక్కొక్క లబ్దిదారునికి రూ.50వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ అశోక్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రజావ్యతిరేక మోడీని గద్దెదించాలి


మాట్లాడుతున్న విజయరాఘవన్







కామారెడ్డిలో..

- ప్రతిగ్రామంలో పోరాటం మొదలవ్వాలి
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఏ విజయరాఘవన్
- ఘనంగా జనచైతన్య యాత్ర ప్రారంభం
- ఇరు జిల్లాల్లో పెద్దఎత్తున భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

మతఛాందసవాద శక్తులు తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయని, ఆ శక్తులు అధికారంలోకి రాకుండా నిలువరించాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ పిలుపునిచ్చారు. కేంద్రంలో లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రానీయ కుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ఈ గడ్డకు ఉందని, అదే స్ఫూర్తితో ప్రజాస్వామ్య వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసి నూతన చరిత్ర లిఖించాలని పిలుపునిచ్చారు. బీజేపీని గద్దెదించడంలో అందరం ఐక్యంగా ముందుకు సాగాలని, ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్దామని అన్నారు.


సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమయ్యింది. యాత్రలో భాగంగా జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. అనంతరం నిజామాబాద్ నుంచి బైక్ ర్యాలీతో పాటు సాగిన యాత్రకు కామారెడ్డి జిల్లా పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు వద్ద సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కమిటీ స్వాగతం పలికింది. పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్.. యాత్రికులకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం ఎదుట బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యమ్రకంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అరుణజ్యోతి, ఎంవి రమణ, నూర్జహాన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దివెంకట్‌రాములు, సబ్బునిలత, వెంకటేశ్, శంకర్‌గౌడ్, ఎం గోవర్ధన్, సూరి, గంగాదర్, నన్నేసాబ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెతిరాం నాయక్, చంద్రశేఖర్, కొత్త నర్సింలు, రాజనర్సు, ఎస్‌ఎఫ్‌ఐ అరుణ్, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రమేశ్‌బాబు, సుధాకర్ నూర్జహాన్


నిజామాబాద్‌లో సభకు హాజరైన జనం

ఎంపీ అరవింద్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలి : జాన్‌వెస్లి



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాజ్యాంగం మారుస్తామని కారుకూతలు కూస్తున్నాడని, ఇలాంటి వ్యక్తిని ఈ సారి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని, డిపాజిట్ కూడా దక్కనీయొద్దని సూచించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని బాండ్ రాసిచ్చి, మాట మార్చిండని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదం రెచ్చగొట్టి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు యత్నిస్తోందని, సీపీఐ(ఎం), వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలిసి బీజేపీయత్నాలను తిప్పికొడతామని అన్నారు. దేశంలో ఒకే ట్యాక్స్, ఒకే యాక్ట్ ఉండాలంటున్న కేంద్రం.. మరి ఒకే కులం ఉండాలని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. కుల వ్యవస్థను ఇదే విధంగా ఉంచి సమాజంలో అసమానలు సృష్టించి దోచుకునేందుకు యత్నిస్తోందని అన్నారు. తెలంగాణలో బీజేపీ జెండాను ఎర్రజెండా ఎగరనీయబోదని స్పష్టం చేశారు.

పసుపు బోర్డుతో పాటు, షుగర్ ఫ్యాక్టరీ హామీ విస్మరణ



రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్ మాట్లాడుతూ.. ఎంపీ అరవింద్ పసుపు బోర్డుతో పాటు చెరుకు ఫ్యాక్టరీ గురించి కూడా హామీనిచ్చారని గుర్తు చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం చెరుకు ఫ్యాక్టరీ తెరవకపోతే తానే ఓ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. కేంద్ర సర్కారు రాష్ట్ర హక్కులను కాలరాస్తోందని, విపక్ష నేతలపై రాజకీయ కక్ష సాధింపునకు దిగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత అంశాన్ని ప్రస్తావించారు. కవితను మూడు సార్లు ఈడీ ప్రశ్నించిందని, తప్పుడు షేర్ల విలువలతో 15 లక్షల కోట్లు ఆవిరి చేసిన అదానీని ఈడీ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.

ఛాయ్ అమ్మినంత సులువుగా ప్రభుత్వ సంస్థల విక్రయం : ఎస్‌వి. రమ



రాష్ట్ర కార్యదర్శి రమ మాట్లాడుతూ.. ఎన్నికల ముందుకు 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీనిచ్చిన మోడీ సర్కారు.. అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినా అమలు చేయడం లేదని అన్నారు. పార్లమెంట్‌లో పూర్తి మెజార్టీ ఉన్నదని, 33 శాతం రిజర్వేషన్ అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఛాయ్‌వాలా అధికారంలోకి వస్తే పేదల బతుకు మారుస్తాడని భావిస్తే ఛాయ్ అమ్మినంత సులభంగా ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీడీ రంగాన్ని మొత్తంగా నాశనం చేశారని వాపోయారు. కార్మిక చట్టాలు తొలగించి కనీస హక్కులను కాలరాశారని వాపోయారు.

ఎర్రజెండా దండు

- నిజామాబాద్ నుంచి కామారెడ్డి వరకు కొనసాగిన బైక్ ర్యాలీ
- నినాదాలతో హోరెత్తిన ఇరు జిల్లా వీధులు


నిజామాబాద్‌లో బైక్ ర్యాలీ..


కామారెడ్డిలో

నవతెలంగాణ-కంఠేశ్వర్/డిచ్‌పల్లి/సదాశివనగర్/కామారెడ్డిటౌన్

ఎర్రజెండా దండు కట్టింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించేందుకు ప్రజా చైతన్య యాత్ర చేపట్టింది. దీంట్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్‌లో బహిరంగ సభ అనంతరం నగరంలోని పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీతో జనచైతన్య యాత్రను ప్రారంభించారు. సుమారు 150 బైక్‌ల మీద సీపీఐ(ఎం)తో పాటు ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ, ఇతర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చారు. హమాల్‌వాడీలో ప్రారంభమైన బైక్ ర్యాలీ, యాత్ర.. సుభాష్ నగర్ మీదుగా సిఎస్ఐ డిగ్రీ కాలేజ్, రైల్వే కమాన్, కోర్టు చౌరస్తా, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా, పూలాంగ్ చౌరస్తా మాధవ్‌నగర్, ధర్మారం, డిచ్‌పల్లి గుండా పద్మాజివాడి ఎక్స్ రోడ్డు వరకు కొనసాగింది.

పద్మాజివాడి ఎక్స్ రోడ్డు వద్ద యాత్రకు సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కమిటీ స్వాగతం పలికింది. పార్టీ కార్యదర్శి వెంకట్‌గౌడ్ జాన్‌వెస్లీతో పాటు యాత్ర సభ్యులకు పూలమాలలు వేసి ఆహ్వానించారు. అనంతరం అక్కడి నుంచి బైక్‌పై ర్యాలీగా హైవే నుంచి టేక్రియాల్ చౌరస్తా మీదుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోకి కొనసాగింది. సీఎస్ఐ చర్చి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట బహిరంగ సభ నిర్వహించారు.

గాంధారి నుంచి బైక్ ర్యాలీ

గాంధారి : సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు మద్దతుగా గాంధారి మండల కేంద్రం నుంచి పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరాం నాయక్ ఆధ్వర్యంలో గాంధారి మండల కేంద్రం నుంచి పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు వరకు అనంతరం యాత్రకు స్వాగతం పలికి కామారెడ్డి జిల్లా కేంద్రం వరకు కొనసాగింది. కార్యక్రమంలో మండల నాయకులు కమ్మరి సాయిలు మధు, ప్రకాష్ రావు, చందర్, సాయిలు, ఏమి సింగ్, రవి, మల్లేష్, శ్రీలత, రోజా రైతులు కూలీలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


ఇందల్వాయిలో యాత్రకు స్వాగతం పలుకుతున్న ఎండీఎం కార్మికులు


గాంధారి నుంచి బైక్ ర్యాలీగా తరలివస్తున్న నాయకులు, కార్యకర్తలు


పద్మాజివాడి చౌరస్తా వద్ద నాయకులకు స్వాగతం పలుకుతున్న జిల్లా కమిటీ

ఆకట్టుకున్న ప్రజానాట్య మండలి ఆటపాటలు, ప్రదర్శన


భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు ల ఉరితీత ప్రదర్శిస్తున్న కళాకారులు



ప్రజానాట్యమండలి పాటల సీడీని ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/తాడ్వాయి

నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రారంభించిన జనచైతన్య యాత్రలో ప్రజా నాట్యమండలి కళాకారుల ఆటలు, పాటలు ఆకట్టుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను తమ పాటల రూపంలో ఎండగట్టారు. పీఎన్ఎం ఆధ్వర్యంలో రూపొందించిన పాటల సీడీని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాటి బ్రిటిష్ పాలకులు అవలంభించిన విధానాలను నాటిక రూపంలో ప్రదర్శించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్వాతంత్ర పోరాటాన్ని, వారికి అమలు చేసిన ఉరిశిక్షను నాటిక రూపంలో కండ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు.

ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా..

వేసవి తాపాన్ని సైతం లెక్క చేయకుండా కార్మికులు, కార్యకర్తలు, ప్రజలు బహిరంగ సభలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకుల స్పీచ్‌కు చప్పట్లు కొడుతూ తమ మద్దతు తెలియజేశారు. ధర్నా చౌక్ ఎర్రజెండాలతో నిండిపోయింది.





కంఠేశ్వర్ : మదినిండా ఎర్రజెండా.. జెండాను ఫొటో దించుతున్న కార్యకర్త.. బిడ్డతో కలిసి వచ్చిన తల్లి.. చంటిబిడ్డను ఎత్తుకొని మరో తల్లి.. హాజరైన ప్రజలు


కేరళ మాజీ ఎంపీ విజయ్ రాఘవన్‌కు పుష్పగుచ్ఛం అందజేత



తమ సమస్యలను పాదయాత్ర బృంద సభ్యులకు విన్నవిస్తున్న స్థానికులు

జిల్లాస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైన లోటస్ స్మార్ట్ పాఠశాల



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లోటస్ పాఠశాల విద్యార్థులు విశ్వం ఎడ్యూటెక్ హైదరాబాద్ వారు నిర్వహించిన డివిజన్‌స్థాయి పోటీల్లో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు ప్రశంసా పత్రం, మెడల్స్ బహుకరించినట్లు ప్రిన్సిపాల్ అంబికా పవార్. వైస్ ప్రిన్సిపాల్ పల్లవి రెడ్డి శుక్రవారం తెలిపారు. వీరిని త్వరలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలని 29వ వార్డు కౌన్సిలర్ సాయికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్నాయన్నారు. తక్షణమే జి ఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇతర సౌకర్యాలు అమలు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్థలం ఉన్నవారికి ఐదున్నర లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని అన్నారు. దళిత బంధు పథకంలో పంచాయతీ సిబ్బందికి ప్రాధాన్యత ఇచ్చి అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీలకు జాతీయ అవార్డులు

- 9థీమ్స్‌లలో జిల్లా, మండలస్థాయిలో ఉత్తమ జీపీల ఎంపిక
- ఎంపికైన పంచాయతీల ప్రజాప్రతినిధులకు సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మాక్లూర్/జక్రాన్‌పల్లి/ఆర్మూర్/కమ్మర్‌పల్లి

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కింద జిల్లా స్థాయి, మండల స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపిక చేశారు. దానిలో భాగంగానే శుక్రవారం డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండల పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయిలో ఎంపికైన గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు సర్టిఫికెట్, శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్ వాయి ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, ఎంపిడిఓ రాములు నాయక్, డిచ్‌పల్లి జడ్పీటీసి గడ్డం సుమన రవిరెడ్డి, ఎంపిడిఓ గోపి బాబు మాట్లాడుతూ.. 9 థీమ్‌లలో (కేటగిరీ) పరిశీలన చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన గ్రామపంచాయతీలను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకోసం ప్రతి థీమ్‌కు జిల్లాస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిచ్‌పల్లిలో 27గ్రామ పంచాయతీలకు గాను15, ఇందల్ వాయి మండలంలో 23 మూడు గ్రామాలకు గాను మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసినట్లు వారు వివరించారు. జిల్లాస్థాయిలో డిచ్‌పల్లి మండలంలోని బిబిపూర్, ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి, చంద్రయాన్‌పల్లి గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయని తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయతీలుగా అవార్డులు అందుకోనున్నట్లు ఎంపీడీవోలు రాములు నాయక్, గోపి బాబులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూసని అంజయ్య, ఎంపీఓలు రాజ్ కాంత్ రావు, నిట్టు కిషన్ రావు, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


డిచ్‌పల్లి : సర్పంచులను సన్మానించి అధికారులు, ప్రజాప్రతినిధులు

మాక్లూర్: నేషనల్ పంచాయతీ అవార్డ్స్ జాబితాలో మాక్లూర్ మండలంలో థీమ్‌లలో మొదటి మూడు స్థానాలలో ఉన్న గ్రామాలకు అవార్డ్స్, ప్రశంసాపత్రాలు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపిపి మస్త ప్రభాకర్ శుక్రవారం అందజేశారు. ఇందులో మాక్లూర్ గ్రామానికి ఆరు విభాగాల్లో అవార్డులు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి క్రాంతి, ఎంపిఓ శ్రీనివాస్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుంచాల విమల రాజు అధ్యక్షతన జాతీయ పంచాయతీ అవార్డుల సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డుల ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మండలంలోని అర్గుల్, ముని పల్లి గ్రామ పంచాయతీలకు గుడ్ గవర్నెన్స్, సుపరిపాలన, పచ్చదనం పరిశుభ్రత జాతీయ పంచాయతీ అవార్డుల ప్రశంస పత్రాలు అందజేశారు. మండలంలోని అర్గుల్, మునిపల్లి గ్రామాలకు జిల్లాస్థాయిలో జాతీయ పంచాయతీ అవార్డుల సన్మాన మహోత్సవంలో పాల్గొనాలని కలెక్టర్ కార్యాలయం నుంచి ఆహ్వానం వచ్చినట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు మండల కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్‌ఖాన్ ఎంఈఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి దేవిక, ఏపీఎం రవీందర్ రెడ్డి, ఏపీఓ రవి పాల్గొన్నారు.


డిచ్‌పల్లి :దేవనగర్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న అధికారులు

ఆర్మూర్: మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో జాతీయ పంచాయతీ అవార్డుల సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రావర్టి, హెల్త్, చైల్డ్, వాటర్, క్లీన్, సెల్ఫ్, సఫిసెంట్, సోషల్, పంచాయతీ, ఉమెన్ అంశాలలో రాంపూర్, చేపూర్, పిప్పిరి, దేగాం, గోవింద్ పెట్, మంథని, కోమన్ పల్లి, సురభిర్యాల్, మచ్చర్ల, ఆలూర్, మగ్గిడి, మిర్ధా పల్లి గ్రామాలు చక్కటి ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులను శాలువా, మెమోంటోలతో ఎంపీడీవో శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బండమీది గంగాధర్, బంటు దయానంద్, గంజి నర్సయ్య, కిషోర్ రెడ్డి, ఇందూర్ సాయన్న, ఉప సర్పంచ్ గడ్డం గంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు యాళ్ల రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ నితిన్, ఉపాధి హామీ ఏపీఓ సురేష్, ఐకేపీ ఏపిఎం గంగారాం, కార్యాలయ సూపరింటెంట్ లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మాధురి, గ్రామ కార్యదర్శులు, ఏఈఓలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ రెండు జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు పొందడంపట్ల సర్పంచ్ సక్కారం అశోక్ హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులకు పాలకవర్గ సభ్యులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ స్తులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాన్ని ఇంకా ముందుకు తీసుకు పోయేందుకు సహకరించాలని కోరారు.


ఆర్మూర్:గోవింద్‌పేట్ సర్పంచ్, ఎంపీటీసీ, సెక్రెటరీని సన్మానిస్తున్న అధికారులు


జక్రాన్‌పల్లి :

పెద్దమ్మతల్లి అలయంలో డిప్యూటీ స్పీకర్ పూజలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి 44కు అనుకుని ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ బండ ప్రకాష్ ముదిరాజ్ శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వచ్చే విషయాన్ని తెలుసుకున్న మండల, జిల్లా ముదిరాజ్ ప్రతినిధులు అక్కడకు చేరుకుని ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాజేందర్ తోపాటు జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొంత ప్రవీణ్ దళిత ధ్రువపత్రాన్ని రద్దు చేయాలి

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్

నవతెలంగాణ-నవీపేట్

దొంత ప్రవీణ్ దళిత ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని ఎమ్మార్వో వీర్ సింగ్ కు శుక్రవారం బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సాంప్రదాయ పద్ధతులను ఆచరించే రాంపూర్ సర్పంచ్ భర్త, సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్ కుమార్ దళితుడిగా చలామణి అవుతూ దళిత బంధు లాంటి సంక్షేమ పథకాలను తీసుకోవడమే కాక హిందువులను అవమానించడం బెదిరింపు చర్యలకు పాల్పడి అట్రాసిటీ చట్టాన్ని వినియోగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. అటువంటి వ్యక్తికి అధికారులు సైతం సహకరించడంతో అమాయకులు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఆయన ఎస్సీ ధ్రువపత్రాన్ని రద్దుచేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే గవర్నర్‌తోపాటు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

రైతులకు అన్నివిధాలా ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమే

చైర్మన్ మ్యాదారం రాజేందర్ రెడ్డి


మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్ర రైతాంగానికి అన్ని విధాలా ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమే అని మండలంలోని హొన్నాజీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మ్యాదారం రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంఘ ఆవరణలోతన అధ్యక్షతన జరిగిన మహాజ సభ కార్యక్రమంలో మాట్లాడుతు ఎన్నడు లేనివిధంగా రైతాంగానికి అనేక వసతులు కల్పించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. అనంతరం సభలో పాలకవర్గం, రైతుల సూచనల మేరకు పలు తీర్మానాలు చేశారు. స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాల కాల వ్యవధి 33జూన్ 2023వరకు పెంచే విధంగా చూడాలని, నీరు లేక ఎండిపోయిన పంటకు నష్ట పరిహారం అందించాలని కోరారు. రైతులకు లక్ష లోపు రుణాలను మాఫీ చెయ్యాలని, దీంతో పాటు కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు వచ్చిన వెంటనే లారీల కొరత, గన్ని బ్యాగుల కొరత ఉంటే వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే, జెడ్పిటిసిలకు అయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి రాములు, సీఈఓ గంగానర్సయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

టీబీ అంటే భయం వద్దు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీసీజీ టీకా వేయించుకుని నిరోధించు టీబీని అని వైద్యురాలు మానస, ఎంఎల్ ఎహెచ్‌పీ శివక్రిష్ణ అన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని నడ్పల్లి గ్రామ పంచాయతీ లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబికి పూర్తికాలం మందులు వాడాలని, దీంతో ఈ వ్యాధి నుండి విముక్తి పొందవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరు తమ బరువు తగ్గుతున్నారంటే వేంటనే పరీక్ష చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత తెమడ పరీక్ష చేయించుకోవాలని, దీంతోవ్యాధి నిర్ధారణ చేసుకుని డాట్స్ చికిత్స పొందాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తునికి ఆరోగ్య రక్ష ఉంటుందని, తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ రావు,ఎంపిఓ నిట్టు కిషన్ రావు,ఉప సర్పంచ్ అజహర్, ఏఎన్ఎం బి సుజాత, సునిత, పి విజాయ, ఎస్ లాత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు నాణ్యతతో వేయాలి

సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గ్రామంలో నాణ్యత కూడిన సిమెంట్ రోడ్లను వేయాలని సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.35 లక్షల చేపడుతున్న సిమెంట్ రోడ్ల పనులను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాణ్యమైన ఇసుక, కంకర సిమెంటుతో పనులు చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. తమ ఇంటి ముందు సిమెంటు రోడ్డు పనులు జరిగేటప్పుడు ఇంటి యజమానులు నాణ్యత పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వార్డు సభ్యులు లావణ్య, కుందారం శ్రావణ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెడ్డు కిరీటి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, మాజీ సర్పంచ్ బక్కూరి గోపి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తెడ్డు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రీ గ్రామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలలో ఎలాంటి వంటకాలు తయారు చేసుకోవచ్చు. వాటిలో ఎలాంటి విటమిన్లు, కాల్షియం లభిస్తాయనే అంశంపై సెక్టార్ సూపర్వైజర్ వెంకట రమణమ్మ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసింహచారి, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు రాణి, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో ఇంటింటికి తెలుగుదేశం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆనాడు చేసిన అభివృద్ధి రాష్ట్రానికి ఫలితాలిచ్చేవిగా ఉండేవని, ఈ రోజు రాజకీయ నాయకులు సంపాదనపైనే దృష్టిపెడుతూ నీ వెంట నడిస్తే నాకేమి ఇస్తావని అడిగేలా నేటి రాజకీయాలను తయారు చేశారని తెలుగుదేశం నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ అన్నారు. శుక్రవారం డిచ్ పల్లి మండలంలోని ధర్మారం (బి) గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని తెలుగుదేశం మండల బాధ్యులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందన్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే అది తెలుగుదేశం హయంలోనే నని చెప్పక తప్పదన్నారు. స్వార్థరాజకీయం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ రాష్ట్రాన్ని కాపాడాలంటే మళ్ళీ తెలుగుదేశం భాగస్వామ్యం అవసరమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మోహన్ దాస్, నర్సింలు, సుబ్బారావు, వేములపల్లి గోపి, ధర్మారం బి మాజీ సర్పంచ్ ఇధర కస్తూరి, పిచ్చయ్య, జంపని శ్రీనివాస్, చెన్నుపటి రవి,రాజన్న, లక్ష్మణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

6 వేలపైచిలుకు సభ్యులు... 37 మంది హాజరు

- సర్వసభ్య సమావేశం సమాచారం ఇవ్వని వైనం
- గోవా ట్రిప్‌కు రూ. 3.18 లక్షలు ఖర్చుపై నిలదీసిన సభ్యులు



నిలదీస్తున్న సభ్యులు


హాజరైన కొద్దిమంది సభ్యులు

నవతెలంగాణ-మాక్లూర్

సొసైటీ సర్వసభ్య సమావేశంలో సభ్యులు, డైరెక్టర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. దీనితో సమావేశం గందరగోళంగా కొనసాగింది. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 81వ మహాసభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాక్లూర్ ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు డైరెక్టర్లు గోవా టూర్‌లో ఎంత ఖర్చు చేశారని ప్రశ్నించారు. రూ. 3.18 లక్షలు ఖర్చు అయిందని కార్యదర్శి సంతోష్ తెలుపడంతో రైతుల సొమ్ముతో జల్సాలకు ఎలా ఖర్చు చేస్తారని ఆగ్రహించారు. అనంతరం మాజీ సొసైటీ చైర్మన్ కొట్టల లింగరావు మాట్లాడుతూ మాదాపూర్, మాణిక్ బండర్ గ్రామాల్లో సొసైటీ గోదాం నిర్మాణం కోసం ఒకే రోజు భూమి పూజ చేసిన మాణిక్ బండర్ గ్రామంలో పూర్తయిందని, మాదాపూర్ గ్రామంలో ఎలాంటి పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మెస్త్రీ కొరత వల్ల ఆలస్యమైందని త్వరలో పూర్తి చేస్తామని వైస్ చైర్మన్ రమేష్ తెలిపారు. సొసైటీ సభ్యులకు సమాచారం ఇవ్వకపోవడంతో డైరెక్టర్లు, సిబ్బందిపై ఆగ్రహించారు. సొసైటీలో 6 వేలకు పైన సభ్యులు ఉంటే సమావేశానికి 37 మంది మాత్రమే హాజరైయ్యారు. దీనితో సమావేశం గందరగోళంగా సాగింది. కార్యక్రమంలో చైర్పర్షన్ గోపు లక్ష్మి, డైరెక్టర్లు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.12.45 లక్షలకు నడ్పల్లి తైబజార్ వేలం

దక్కించుకున్న మోహమ్మద్ వహిద్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలకేంద్రంలోని నడ్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ కులచారి సతీష్ రావు అధ్యక్షత పంచాయతీ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. వేలం విధానాలను సర్పంచ్ కులచారి సతీష్ రావు, గ్రేడ్ వన్ కార్యదర్శి, ఇంచార్జీ ఎంపిఓ నిట్టు కిషన్ రావు వివరించి వేలంపాట ప్రారంభించారు. ముగ్గురు 50వేల రూపాయలు డిపాజిట్‌చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 11 లక్షలా 15 వేలకు మండలకేంద్రానికి చెందిన ఒకరు దక్కించుకున్నారు. ఈసారి ముగ్గురు పాల్గొనగా గతేడాది కంటే ఈసారి లక్షాముప్పై వేల రూపాయలు ఎక్కువ పాడి డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌కు చెందిన మోహమ్మద్ వహిద్ 12లక్షల 45వేలకు దక్కించుకున్నారు. గతేడాది తైబజార్‌లో వసూలుచేసే వాటికి గాను ఈసారి ధరలను గ్రామ పంచాయతీ పాలకవర్గం డబుల్ చేశారు. ఈధరల ప్రకారం వారాంతపు సంతలో తైబజార్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ వసూలు చేయాలని నిర్ణయిం చారు. ఈ నెల 31లోపు ధరల బోర్డులను ఏర్పాటు చేస్తామని గ్రేడ్ వన్ కార్యదర్శి ఇంచార్జీ ఎంపిఓ నిట్టు కిషన్ రావు అన్నారు. తైబజార్ ను దక్కించుకున్న మోహమ్మద్ వహిద్ సోమవారం 4 లక్షల రూపాయలు డిపాజిట్‌ను గ్రామ పంచాయతీకి చెల్లించాలని గడువు విధించారు. తొమ్మిది చెక్కులు ఇవ్వాలని సూచించారు. అధికంగా వసూలు చేస్తే వేలం రద్దు పర్చడం జరుగుతుందని వారన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ మోహమ్మద్ అజార్ పాషా, ఎంపిటిసి సిహెచ్ నర్సయ్య, వార్డు సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ రజత్‌కుమార్, బిల్‌కలెక్టర్ సంతోష్, రాము, కంప్యూటర్ ఆపరేటర్ శ్యాంసన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.


వేలంపాట దక్కించుకున్న వహీద్‌కు సంబంధిత పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్

రాహుల్‌గాంధీ పై అనర్హత వేటు కక్షసాధింపు చర్యే

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ముమ్మాటికి కక్ష సాధింపు చర్య అని, తక్షణమే అనర్హత వేటును వెనక్కి తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే ప్రయత్నంలో భాగంగానే జరిగిన చర్యగా దీనిని భావిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీకి రెండేళ్ళ జైలు శిక్షను సూరత్ కోర్టు విధిస్తే ఆ తీర్పు కాపీ అందిందో లేదో కానీ లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసిందన్నారు. సూరత్ కోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు నెల రోజుల సమయం ఉన్నా లోక్ సభ సెక్రటేరియట్ కనీసం రాహుల్ గాంధీకి ఒక్క రోజు సమయం ఇవ్వకుండా కనీసం ఓ నోటీసు అయినా పంపకుండా అనర్హత వేటు వేసేందుకు అత్యుత్సాహం ప్రదర్శించడం ఎవరి మెప్పు కోసం. ఎవరి ప్రయోజనాల కోసం అని ప్రశ్నించారు. భారత్ జోడో యాత్ర తరువాత దేశంలో కాంగ్రెస్ అనుకూల వాతావరణం కనిపిస్తూ ఉండటంతో రాహుల్ గాంధీపై అక్కసుతో అనర్హత వేటువేశారన్నారు. తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఆర్మూర్: రాహుల్‌గాంధీ ఎంపీ సభ్యత్వం రద్దును నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ అవలంభిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మార చంద్రమోహన్, కోల వెంకటేష్ మాట్లాడుతూ... మోడీ ఆదానికి దోచిపెట్టడంపై రాహుల్ గాంధీ నిరంతరంగా ప్రశ్నించటం, భారత్ జోడో యాత్ర విజయవంతంపై భయపడిన మోడీ రాహుల్ గాంధీ గొంతు నొక్కడానికి కుట్రపన్నాడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబ గౌడ్, విట్టం జీవన్, మీర్ మాజీద్, జిమ్మి రవి, మందుల పోశెట్టి, మీసాల రవి, హబీబ్, బాలకిషన్, అఖిల్, శ్రీకాంత్, అబ్దుల్ భారీ, అలీమ్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు..

ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

- 9లక్షల రూపాయల నష్టం
- లబోదిబో మంటున్న రైతులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పంట పొలాలకు నీళ్లు పారించుకొని రాత్రి సమయంలో ఇంటికి చేరుకున్న రైతులు ఉదయం వెళ్లేసరికి ఎక్కడికి అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమై పడిఉండడంతో సర్పంచ్ బండ గంగవ్వ భోజన్న, ఎంపీటీసీ తాటిపాముల కాశవ్వ, తాటిపాముల శ్రీనివాస్ గుప్తాకు సమాచారం అందజేశారు. శుక్రవారం వేకువ జామున ఇందల్‌వాయి మండలంలోని అమ్సాన్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సర్పంచి, ఎంపిటిసి, రైతులు, అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఇందల్ వాయి ధర్పల్లి రహదారికి అనుకుని ఇరువైపులా ఉన్న వ్యవసాయ పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే ఆరువిద్యుత్ ట్రాన్స్‌ఫార్లలో ఉన్న విద్యుత్‌ను ఎ బి స్విచ్ తో ఆఫ్ చేసి అర్ధరాత్రి ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేశారు. అందులోని కాపర్ వైర్, ఆయిల్ ను దొంగిలించుకుని పోయినట్లు వారు తెలిపారు. ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ విలువ లక్షా 50వేల రూపాయలు ఉంటుందని, మొత్తం ఆరు ట్రాన్స్‌ఫార్మర్లకు గాను తొమ్మిది లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు యెల్లరెడ్డి రెడ్డిపల్లి విద్యుత్ శాఖ ఏఈ కేఎస్ఆర్ మూర్తి నవతెలంగాణకు వివరించారు. వరి ధాన్యం చేతికొచ్చే సమయానికి ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేయడంతో రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ఈ విషయాన్ని వెంటనే సర్పంచ్ బండ గంగవ్వ భోజన్న ఇందల్ వాయి ఎస్సై నరేష్ కుమార్‌కు ఫోన్లో సమాచారం అందజేసిన వెంటనే ఘటనా స్థలానికి పోలీస్ సిబ్బందితో చేరుకుని ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రహదారి వెంట పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు విలేకరుల తెలిపారు.


ధ్వసంచేసిన ట్రాన్స్‌ఫార్మర్

బాల్యవివాహం చేయకుండా కౌన్సెలింగ్

నవతెలంగాణ-బోధన్

మండలంలోని పెంటాఖుర్ద్ గ్రామంలో 12 సంవత్సరాల బాలికకు గత పది రోజుల క్రితం వివాహం చేయాలని నిశ్చితార్థం నిర్వహించినట్టు సమాచారం తెలుసుకున్న చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ఐసీడీఎస్ సిబ్బందితో కలిసి శుక్రవారం గ్రామానికి చేరుకొని బాలిక కుటుంబ సభ్యులకు బాల్య వివాహం చేయకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. బాల్య వివాహం చేయడం పట్ల జరిగే పరిణామాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. బాలికల వయస్సు 18 సంవత్సరాలు వచ్చిన తర్వాత వివాహం చేయాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్టు చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు బాలిక కుటుంబీకులకు సూచించారు. బాలికల కుటుంబానికి కౌన్సెలింగ్ చేసిన వారిలో చైల్డ్‌హెల్ప్ లైన్ అధికారి జమ్రు, సర్పంచ్ వీరన్న పటేల్, ఏఎస్ఐ రవీందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగావేణి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ విజయ్ కొండ

నవతెలంగాణ-పిట్లం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ విజయ్ కొండ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంతలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రద్దీగా ఉండే చోట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. పరిచయం, గుర్తుతెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వారితో ఎలాంటి సంభాషణ గానీ, పానీయాలు గానీ సేవించరాదని తెలిపారు. అలాగే ఎవరికి పడితే వారికి మొబైల్ ఫోన్ ఇవ్వరాదని, ఎవరైనా ఫోన్ చేసి వివరాలు, ఓటీపీ, ఆధార్, బ్యాంకు ఆకౌంటులు అడిగితే ఎట్టి పరిస్థితులలో ఇవ్వరాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న సీడీపీఓ జానకి

నవతెలంగాణ-బోధన్

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. మండల బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఎంపీపీ బుద్దె సావిత్రి మాట్లాడుతూ.. గ్రామాలలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామ, మండల పరిరక్షణ కమిటీలు కషి చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీడీపీఓ జానకి, ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఎంఈఓ నాగనాథ్, పట్టణ ఎస్ఐ పీటర్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు శ్రీనివాసరావు, ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్‌లు గోపి లక్ష్మి, గంగావేణి, సౌజన్య అధికారులు చైతన్య కుమార్, జమ్రు, సాయిలు, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు పాల్గొన్నారు.

మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా సూరేపల్లి వాసి

నవతెలంగాణ-లింగంపేట్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా లింగంపేట్ మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన అతిమాముల రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

నవతెలంగాణ-నసురుల్లాబాద్



ప్రింటర్ వితరణ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1996-97 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.30 వేలు విలువ గల కలర్ ప్రింటర్‌ను శుక్రవారం వితరణ చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందర్ తెలిపారు. పాఠశాలకు కలర్ ప్రింటర్ వితరణ చేసిన పూర్వవిద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-దోమకొండ

పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మండలాధ్యక్షులు చింతల రాజేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పన్యాల రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షులు అనుపాటి నరేందర్, అధ్యక్షులు మద్దూరి భూపాల్‌రెడ్డి, అధ్యక్షులు తిప్పపూర్ రవి, బూత్ అధ్యక్షులు చిట్యాల రవీందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సాయిలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్ధాపూర్‌కు స్పీకర్ రాక

నవతెలంగాణ-వర్ని

మండలంలోని సిద్దాపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న రిజర్వాయర్ ప్రాజెక్ట్ పనులను, అభివద్ధి పనులను పరిశీలించడానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి విచ్చేస్తున్నట్టు, మండల ప్రజాప్రతినిధులతో పాటు కార్యకర్తలు కుడా హాజరు కావాలని మండలాధ్యక్షులు గిరి ఒక ప్రకటనతో తెలిపారు.

కేమ్రాజ్‌కల్లాలీ నుంచి మీర్జాపూర్ వరకు పాదయాత్ర

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని కేమ్రాజ్‌కల్లాలీ గ్రామం నుంచి మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ హనుమాన్ ఆలయం వరకు వేలాది మంది గ్రామస్తులు, హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి మహాపాదయాత్రగా వెళ్లినట్టు సర్పంచ్ రమేష్‌రావ్ దేశాయి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేశాయి మాట్లాడుతూ.. అఖిల భారత్ హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గాప్రసాద్ స్వామి మంగళ శాసనాలతో సాముహిక మహాపాద యాత్ర నిర్వహించినట్టు తెలిపారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

పేపర్ లీకేజ్ ఘటనలో గ్రామీణ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగిందని, పెద్దఎత్తున అభ్యర్థులు ఆందోళన చెందుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పైడి రాజశేఖర్ రెడ్డి, నాయకులు గొల్లపల్లి అనిల్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో దొంగల బెడద

- 3 కార్లు ధ్వంసం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బీర్కూర్ మండల కేంద్రంలో దొంగల బెడద రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తున్నది. గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బీర్కూర్ గ్రామానికి చెందిన వివిధ వ్యక్తులను చెందిన 3 కార్లను ధ్వంసం చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న 102 వాహనాన్ని సైతం ధ్వంసం చేశారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి వాహనాలను ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-కోటగిరి

కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ అరెస్ట్‌ను ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని రచ్చగల్లీలో గాంధీ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కక్షగట్టి రాజకీయ కుట్రకు వ్యూహరచన చేసిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగాధర దేశాయ్, మండలాధ్యక్షులు షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి గైర్హాజరైన

అధికారులకు మెమోలు జారీచేయాలి

- అధికారుల గైర్హాజరుపై ఎమ్మెల్యే జాజాల ఆగ్రహం
- సర్వసభ్య సమావేశం ఆలస్యంపై వైస్ ఎంపీపీ నిరసన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు మెమోలు జారీచేయాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఫారెస్ట్, మద్యపానం, విద్యుత్ అధికారులపై మెమోలు జారీ చేయాలని ఎంపీపీకి సూచించారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవి బలరాజ్‌గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే సురేందర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలుశాఖల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారులకు ఆయా గ్రామాల్లో ప్రజలకు చేపల చెరువుపై అవగాహన కల్పించాలని, అదేవిధంగా అంగన్వాడీ, ఆశావర్కర్లకు గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్‌పై అవగాహన కల్పించాలని, రానున్న కాలంలో ఎండా కాలం దృష్ట్యా మిషన్ భగీరథ అధికారులకు గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి బాలరాజ్‌గౌడ్, డీఎల్పీఓ సురేందర్, తహసీల్దార్ సుధాకర్, జడ్పీటీసీ ఉషగౌడ్, ఏఎంసీ చైర్మన్ కాశీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులు..

జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన మండలంలోని హాలమాజీపూర్, మల్కాపూర్, శబ్దల్‌పూర్ సర్పంచ్ కార్యదర్శిలకు జ్ఞాపికతో పాటు శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు పలు అవార్డులను అందజేశారు.

వైస్ ఎంపీపీ నర్సింహులు నిరసన..

పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఆలస్యం నిర్వహించటం పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 90 రోజుల్లో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని, కానీ.. 94 రోజులకు నిర్వహిచటం ఎంతవరకు సబబు అని వైస్ ఎంపీపీ నిరసన వ్యక్తం చేస్తూ సమావేశంలో కింద కూర్చుని నిరసన తెలియ చేశారు. అనంతరం బైకట్ చేశారు.

వినతిపత్రం అందచేసిన కార్యదర్శులు..

తమ సమస్యలను పరిష్కరించాలని కార్యదర్శులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం..

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన 9 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.

పుట్టినగడ్డకు సేవ చేయడంలోనే తృప్తి

- ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్/సదాశివనగర్



లింగంపేట్ : వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎల్లారెడ్డి

పుట్టిన గడ్డకు సేవచేయడం ఎంతో ఆత్మ సంతృప్తినిచ్చిందని ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బోనాల్ గ్రామంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన శుద్ధి జలాల వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు తాను ఒక శాస్త్ర వేత్తగా ఎన్నోదేశాల్లో పర్యటించానని అన్నారు. ఎన్నిదేశాల్లో పర్యటించినా పుట్టిన గడ్డకు సేవ చేయడంలోనే తృప్తి కలుగుతుందని తెలిపారు. అనంతరం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండే డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత సంతోష్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, నాగిరెడ్డిపేట్ ఎంపీపీ, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ సేవలో నిమగ్నం కావాలి

లింగంపేట్ కేజీబీవీ పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి హాజరై మాట్లా డుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరి దేశ సేవలో నిమగ్నం కావాలని సూచించారు. కార్యక్ర మంలో హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు రజినీకాంత్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, తోట సాయిలు, కృష్ణకర్ మాట్లాడారు. అనంతరం తోట సాయిలు ఆర్థిక సహాయంతో 32 మంది విద్యార్థినులకు పరీక్ష కిట్లను అందజేశారు.

సదాశివనగర్ : మోడల్ స్కూల్ నందు నూతనంగా నిర్మించిన భోజనశాల షెడ్డును దాత, శాస్త్రవేత్త శ్రీ పైడి ఎల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బానుమతి, ఎస్ఎంసీ చైర్మన్ రామ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాజేసిన సొమ్ము రికవరీకి ఆదేశాలు జారీ

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలో సీఎస్‌సీ పాయింట్ నిర్వాహకురాలు మహిళ సంఘాల సొమ్ము బ్యాంక్‌లో జమచేయకుండా కాజేసినట్టు రుజువు కావడంతో రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ జీతేశ్ వి పాటిల్ ఆదేశాలు జారీ చేసినట్టు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. గత కొన్నెండ్లుగా సీఎస్‌సీ పాయింట్ నిర్వాహకురాలు కల్పన పొదుపు, బ్యాంక్ రుణాలు డబ్బులను తీసుకొని బ్యాంక్‌లో జమచేయకపోవడంతో మహిళ సంఘాల మహిళలు బ్యాంక్, పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో బ్యాంక్ మేనేజర్, పోలీసులు మహిళ సంఘాలతో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదికను అందజేశారు. దీంతో సీఎస్‌సీ పాయింట్ నిర్వాహకురాలు సుమారు రూ.27 లక్షల 18 వేల పై చిలుకు రూపాయాలను బ్యాంక్‌లో జమ చేయలేదని రుజువు కావడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల రెవెన్యూ శాఖ అధికారులకు సొమ్ము రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెవెన్యూ శాఖ సిబ్బంది ఆర్ఐ విజయ్ కల్పన ఇంటిని సందర్శించి పూర్తి వివరాలను సేకరించినట్లు తెలిపారు.

శనగ కొనుగోళ్లకు ప్రభుత్వం అనుమతి

- బిచ్కుంద ఎంపీపీ అశోక్ పటేల్



మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణలో రైతులు పండించిన శనగలను పూర్తిగా కొనుగోలు చేయడానికి తెలంగాణ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి అనుమతి ఇచ్చిందని, రైతుల సమస్యలను అర్థం చేసుకొని జుక్కల్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకువెళ్లగా రైతుల వద్ద ఉన్న పూర్తిస్థాయి శనగలను కొనుగోలు చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 702.21 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే హనుమంత్ షిండే కషి ఎంతో ఉందని ఎంపీపీ అశోక్ పటేల్ అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు సహకార సంఘం కార్యాలయంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ అశోక్ పటేల్ మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, ఉపాధ్యక్షులు యాదవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటరావు దేశాయ్, సర్పంచులు గంగారెడ్డి, శివానంద్ అప్ప, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున పటేల్, నాయకులు రామచందర్ ఉన్నారు.

ఆస్తుల లెక్కలు తేల్చుకుందాం

- షబ్బీర్ అలీకి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సవాల్

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

'నా ఆస్తులు ఎన్ని ఉన్నయో గాంధీ వద్ద బయటపెడుతా. మరి నీ ఆస్తులేందో..? నీ తమ్ముడి ఆస్తులేందో బయట పెడుతావా?' అంటూ షబ్బీర్ అలీని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ సవాల్ విసిరారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా నర్సన్నపల్లి గ్రామ శివారులోని పొందుర్తి వద్ద మాచారెడ్డి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. కార్యమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. షబ్బీర్ అలీ నీవు మంత్రిగా చేశావు నీవు ఏం చేశావని నీకు వెయ్యి కోట్లు వచ్చాయి. నా ఆస్తులు గాంధీ దగ్గర బయట పెడుతా, నా ఆస్తులని ప్రజలకు ఇయ్యడానికి నేను సిద్దంగా ఉన్నా, మరి నీవు నీ తమ్ముడి ఆస్తులు బయట పెట్టటానికి సిద్దంగా ఉన్నావా? అని ప్రశ్నించారు. నీవు రెండు సార్లు మంత్రి పదవి చేసి కామారెడ్డిని అభివృద్ధి చేసిందేమీ లేదని తెలిపారు. కేవలం నీ నాయకులు, నీ కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధిపొందారని ఆయన అన్నారు. కేసీఆర్ దేశానికే ఆదర్శమని, ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. కామారెడ్డికి మెడికల్ కాలేజ్ మంజూరు చేశామని గుర్తు చేశారు. డివైడర్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో కామారెడ్డి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని ఆయన అన్నారు. సమావేశంలో మాచారెడ్డి ఎంపీపీ నర్సింగరావు, రాంరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామాలకు జాతీయ అవార్డులు

- సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సన్మానాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం



రామారెడ్డి : సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం



జుక్కల్ మండలంలో..

ఎడపల్లి : మండలంలోని ఎంఎస్‌సీఫారం, జైతాపూర్ గ్రామాలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కావడంతో పాటు సర్పంచ్‌లకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం ప్రశంసాపత్రంతో పాటు అవార్డులను అందజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గల ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారం జైతాపూర్ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు, మహిళలు పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించడంతో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైనట్టు డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్‌తో పాటు ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్, సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎంఈఓ సుభాష్ చంద్రబోస్, ఎంపీటీసీలు పద్మముత్తన్న, వనజ నాగరాజు, నాయుడు స్రవంతి పోతన్న, మనిషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్, కార్యదర్శులకు ప్రశంసాలు

నసురుల్లాబాద్ : జాతీయ ఉత్తమ పంచాయతీల పురస్కారాల్లో ఎంపికలో భాగంగా నసురుల్లాబాద్ మండలంలోని ఉత్తమ ప్రతిభ కనబర్చిన 9 గ్రామ పంచాయతీలకు ఎంపిక చేసి మండల స్థాయిలో సర్పంచులకు కార్యదర్శులకు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేసినట్టు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్ అధ్యక్షతనలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన గ్రామ పంచాయతీలు నసురుల్లాబాద్, మైలారం, నెమ్లి, సంగెం, నాచుపల్లి, మిర్జాపూర్, రాముల గుట్ట తండా, కంశేట్‌పల్లి, అంకోల్ క్యాంప్‌ను ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, పోచారం సురేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం గ్రామాలు అభివృద్ధికి దోహదం పడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రాము, మైలారం సొసైటీ అధ్యక్షుడు, పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందుండాలి..

రామారెడ్డి : పోటీ తత్వంతో గ్రామాలు అభివృద్ధిలో ముందుండాలని ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామపంచాయతీల జాతీయ ఉత్తమ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 14 గ్రామపంచాయతీలు ఎంపిక కావటంతో సర్పంచ్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్రావు, మండల ప్రత్యేక అధికారి వరదారెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీఓ సవితారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం

దోమకొండ : మండల పరిషత్ కార్యాలయంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయాత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డ్‌ల 2021-22 సంవత్సారానికి ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులకు ఆయా కేటగిరీల్లో అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కానుగంటి శారద, జడ్పీటీసీ తీర్మల్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాపురెడ్డి, తహసీల్దార్ కౌశిక, ఎంపీవో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వర్ని : మండలంలోని గోవూర్, చింతకుంట, మోస్రా గ్రామ పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికవడంతో శుక్రవారం శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆ గ్రామ సర్పంచ్‌లకు, సెక్రటరీలకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఇలాగే గ్రామాలను అభివద్ధి పథంలో నడిపించి గ్రామ అభివద్ధికి సర్పంచులు, ప్రజలు తోడ్పడాలని తెలిపారు.

27 ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రదానం

బోధన్ : వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన గ్రామ పంచాయతీలను ఎంపిక చేసిన అధికారులు శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందించారు. బోధన్ మండలంలో 27 గ్రామపంచాయతీలు పలు విభాగాలలో వారి సేవలను అందించినందున అధికారులు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేశారు. హెల్తీ గ్రామపంచాయతీగా ఎంపికైన సాలురా గ్రామ పంచాయతీ సర్పంచ్ చంద్రకళకు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కు అధికారులు సన్మానించి ప్రశంస పత్రాలను అందించారు. గ్రామస్తులు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, మధుకర్, నాయకులు బుద్దె రాజేశ్వర్, సురేష్ పాల్గొన్నారు.

జుక్కల్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 30 గ్రామపంచాయతీల సర్పంచులకు సన్మానించారు. అనంతరం ఎంపీడీవో నరేష్ అవార్డులను ప్రదానం చేసి సర్పంచులకు శాలువాలతో సన్మానించారు.

వరి పంటను పరిశీలించిన ఏఈఓ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి రైతువేదికలో రైతులకు శిక్షణ, క్షేత్ర సందర్శన కార్యక్రమంలో భాగంగా వరి పంటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రీనివాస్‌రెడ్డి వరి పంటలో అధికంగా అగ్గితెగులు, ఆకుముడత పురుగు ఆశించినట్టు తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ఫికాగజిస్ట్రోబిన్ ట్రైసిక్లోజోన్ 2 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. ఆకుముడత పురుగు నివారణకు క్లోరాంతనిలిప్రోల్ 60 ఎం.ఎల్. లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కన్వీనర్ షేకెల్లి బాలరాజ్, ఆకుల సిద్దిరాములు, సంకరి లింగం, ఆకుల విట్టల్, మోసర్ల రాజేందర్, కుమ్మరి అంజయ్య పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జెండావిష్కరణ

నవతెలంగాణ-గాంధారి



మండలంలోని మేడిపల్లి గ్రామంలో వడ్డెర సంఘం జండాను వడ్డెర సంఘం గ్రామ కమిటీ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా వడ్డెర సంఘం కార్యదర్శి పిట్ల సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వడ్డెర కమిటీ ఆదేశానుసారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జెండాలు ఆవిష్కరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వివిధ గ్రామాల వడ్డెర సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ.. ప్రతి ఇంటికి చేరాలి

- గ్రామాల్లో పనులను జూన్‌లోపు పూర్తి చేయాలి
- పచ్చి ధాన్యానికి ధర వస్తే అమ్ముకోండి
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మోస్రా(వర్ని)

ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరును ఇంటికి 100 లీటర్ల అందించేలా చూడాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోస్రా మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు ఇంటింటికి వంద లీటర్లు అందేలా గ్రామ సర్పంచులు చొరవ చూపాలని సూచించారు. మనుషులకు కిడ్నీల సమస్యలు రాకుండా ఉండాలంటే మిషన్ భగీరథ నీరు తాగాలని సూచించారు. గ్రామాలలో లీకేజీ సమస్య ఎక్కడ ఉన్న అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి నీటిని అందించేలా చూడాలని తెలిపినారు.

చే నంబర్ తండా లబ్దిదారులకు ఐదో విడత బిల్లులను నగదు రూపంలో అందజేసినారు. రెవెన్యూ శాఖ, అధికారులు అటవీశాఖ అధికారులు పోడు భూముల సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, పరిశీలించి అసలైన రైతులకు అందేలా చూడాలని తెలిపారు. అటవీశాఖ అధికారులు పోడు భూముల రైతుల పట్ల పక్షపాతం చూపకుండా చట్టపరంగా న్యాయం చేయాలని తెలిపారు. మోస్రా మండల కేంద్రంతో పాటు, ఐదు గ్రామాలకు పలు కుల సంఘాల భవనాలకు దేవాలయాలకు, ప్రహరీ గోడలకు, ప్రభుత్వ పరమైన భవనాలకు, అంగన్‌వాడీ నూతన భవనాలకు నిధులను మంజూరు చేశారు.



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

ఏవైతే గ్రామంలో పనులు పూర్తికాకుండా ఉంటాయో జూన్ మాసం లోపు పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. బాన్సువాడ నియోజకవర్గంలో ముందస్తుగా రైతుల పంట చేతికి వచ్చి, కోతలు షురూ అవుతున్నందున దళారులు పచ్చి ధాన్యానికి మంచి ధర ఇస్తే అమ్ముకొని లాభం పొందాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అతి తొందర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం మోస్రా మండల ప్రాథమిక ఆరోగ్య సంబంధించి వైద్య అధికారిని వివరణ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 11వేల మందికి పరీక్షలు చేసి అందులో 1570 మందికి దగ్గర చూపు, దూరం చూపు అద్దాలను అందించినట్లు, మిగతా కంటి సమస్య ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేసినట్లు వైద్యులు స్పీకర్ కు తెలిపారు. గోవూర్ గ్రామంలో నూతన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పైపు లైన్ లేక నీటి సమస్య ఉందని సర్పంచ్ నరేందర్ రెడ్డి తెలుపగా వెంటనే అధికారులతో మాట్లాడి నూతన కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్లు పూర్తిచేసి నీటిని అందించాలని ఆదేశించారు. ప్రధానంగా ప్రజలు దృష్టిలో పెట్టుకోవాల్సింది 5 లక్షల డబుల్ బెడ్ రూమ్ స్కీం ముగిసి పోయిందని తెలిపారు. ఇప్పటినుంచి ఎవరైతే డబ్ బెడ్ రూమ్ కట్టుకుంటారో వారికి 3 లక్షల రూపాయలు ఎలాంటి జీఎస్టీ లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలోనే జమచేయనున్నట్టు తెలిపారు. ఐదు లక్షల స్కీం ఎత్తివేసినట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా ప్రజలకు వివరించాలని సూచించారు.

మోస్రా మండలంలో రైతు కుటుంబ యజమాని మృతి చెందడంతో రైతు బీమా చెక్కును ఆయన చేతుల మీదుగా రైతు కుటుంబ సభ్యులకు అందజేసినారు. రైతులకు అండగా కేసీఆర్ ప్రభుత్వము రైతు బీమా కింద రైతు కుటుంబానికి ఐదు లక్షల బీమాను అందజేస్తుందని తెలిపారు. వేసవి కాలంలో అంగన్వాడి సెంటర్లలో చిన్న పిల్లలకు ఒక్క పూట బడి కొనసాగుతుందని పిల్లలకు అమృత లక్ష్మి స్కీన్ ద్వారా పౌష్టికమైన ఆహారాన్ని అందించి, ఆరోగ్యకరమైన పిల్లలు ఎదిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ ఉమా శ్రీరాములు , ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ కవిత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిట్ల శ్రీరాములు, వైస్ ఎంపీపీ కత్తి శంకర్, ఎంపీడీవో భారతి, ఎంఈఓ శాంత కుమారి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్ రెడ్డి, సర్పంచులు సుమలత, విమల, నరేందర్‌రెడ్డి , సున్నం భూమయ్య పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న సీడీపీవో, హెచ్ఎం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ పోషణ పక్షంలో భాగంగా నిర్వహించిన చిరుధాన్యాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన త్యార్ల మానిదీప్ 8వ తరగతి, డ్రాయింగ్‌లో మొదటి బహుమతి పొందిన నిహారిక 8వ తరగతిలకు బహుమతిలను ఇన్చార్జి సీడీపీఓ కళావతి, ప్రధానోపాధ్యాయుడు గణేష్‌రావు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధా, జయంతి, సుమలత, బాలమణి, విజయలక్ష్మి ప్రవీణ, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ద్వారా రైతులకు విస్తృత సేవలు

నవతెలంగాణ-బోధన్

అమ్దాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు విస్తృతమైన సేవలను అందిస్తున్నామని సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన మహాజనసభలో పాల్గొని మాట్లాడారు. రైతుల ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ప్రభుత్వం ద్వారా రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు. సహకార సంఘాల ద్వారా పంట రుణాలు అందిస్తూ రైతులకు ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అందజేస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సహకార సంఘం ద్వారా చేపట్టిన లావాదేవీలు, ఆదాయ వ్యయాలను సభ్యులకు వినిపించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, డైరెక్టర్స్ నమిళ్ల చిన్న సాయన్న, కుర్మే రాజు, బుచ్చుల్‌వార్ సునీత, గడ్డం నాగమణి, సిబ్బంది, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొడప్గల్

మండల కేంద్రానికి చెందిన జంగం తేజ తండ్రి బసప్ప సామికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయంగా రూ.62,400 ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామి ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సనపల్లి(రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయ హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎస్.సుప్రియ, కార్యనిర్వాహణాధికారి ప్రభు రామచంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. స్వామివారికి కానుకగా రూ.3లక్షల 23 వేల 26 నగదు కానుకలు వచ్చినట్టు ఈవో ప్రభు రామచంద్రం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాలతి సంతోష్ గుప్తా, సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

- సీపీఐఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి వి.ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి వి ప్రభాకర్ అన్నారు. భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి వి ప్రభాకర్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు కిషన్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ఆలోచన విధానం ప్రకారం దేశంలోని యువత మత విద్వేషాలకు, ఉన్మాద దాడులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు ఇస్తామని ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి నేడు పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల ఆశయాలపై నీళ్లు చల్లిందన్నారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు బి దేవరం, ఎం ముతెన్న, రాగూర్, శేఖర్, పీడీఎస్‌యూ అధ్యక్ష కార్యదర్శులు అనిల్, నిఖిల్, ఉపాధ్యక్షుడు నవీన్ నాయకులు వంశీ, సాయిబ్రో, పీవైఎల్ జిల్లా నాయకులు మనోజ్, మండల కార్యదర్శి శీను, నాయకులు నజీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సిర్నాపల్లిలో ఆత్మీయ సమ్మేళనం

- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రాక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామంలో శనివారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రానున్నట్లు ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలివెరి గంగాదాస్ శుక్రవారం తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని వారన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్‌నగర్ గ్రామానికి చెందిన రాజుల పురుషోత్తంకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన రూ.75,500 ఆర్థిక సహాయం చెక్కును సర్పంచ్ పుప్పాల గంగాధర్ అందజేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో లబ్ధిదారు పురుషోత్తంకు ఆర్థిక సహాయం చెక్కును అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట జ్యోతి ప్రసాద్, బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగం గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు మెరుగు శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలవత్ ప్రకాష్, వార్డ్ సభ్యుడు క్యాతం గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజేందర్, జిల్లా రవి, వర్దం శ్రీధర్, మోహన్, లింబాద్రి, రఘు, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ బత్తుల రమాదేవి నారాయణ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ జంగి ఇందిరా రాజన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రారంభించి దేశంలోని నెంబర్ వన్‌గా రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. గ్రామంలో 90శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని గ్రామాల్లో డ్రైనేజీలు వీధి దీపాలు వివిధ రకాలైన అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లిలో రూ.5లక్షల సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ముదాం నరసింహులు, జడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన వడ్డెర కాలనీ వాసులు బస్టాండ్ లేక ఇబ్బంది పడుతున్న ఈ విషయాన్ని కొన్ని రోజుల క్రితం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తాళ్ళ రాంపూర్ వచ్చిన సందర్భంగా తెలిపారు. స్పందించిన మంత్రి వడ్డెర కాలనీ బస్టాండ్ నిర్మాణానికి 2లక్షల 50 వేల రూపాయల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. మా చిరకాల కోరిక మేరకు బస్టాండ్ నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఉపసర్పంచ్ క్యాతం దేవేందర్, నాయకులు బోనగిరి రమేష్, అంజిరెడ్డి,పిప్పెర అశోక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న నాయకులు

సాయిబాబా ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ శ్రీ సాయిబాబా ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామంలో ఇటీవల రూ. 30 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణంలో భాగంగా బీటీ రోడ్డు నుండి సాయిబాబా ఆలయం వరకు భక్తుల సౌకర్యార్థం సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిప్పేర అనిల్, కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు ఆవారి గంగారెడ్డి, నల్ల మోహన్, నందగిరి శ్రీధర్, సాయి సేవా సమితి కమిటీ సభ్యులు పసుపుల రాజేశ్వర్, నందగిరి దయానంద్, బద్దం గంగారెడ్డి, పోతు గణేష్, ఎనుగందుల శశిధర్, పెంబర్తి నరేష్ కుమార్, సభ్యులు క్యాతం దత్తు, ఉత్తూరి కిషన్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎనేడ్ల బాజన్న, బైండ్ల నందు, తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభించిన నాయకులు

28 నుంచి నిరసన దీక్షలు

- దళిత ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

వేల్పూర్ మండలంలోని మోతె గ్రామంలో దళితుల భూమిపై దౌర్జన్యం చేస్తూ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వీడీసీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం పట్టణ కేంద్రంలోని కుమార్ నారాయణ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా కార్యదర్శి వి. ప్రభాకర్, దళిత ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఐక్య కార్యాచరణ కన్వీనర్ సావేల్ గంగాధర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేగాం యాద గౌడ్ మాట్లాడుతూ... వేల్పూర్ మండలంలోని మోతే గ్రామంలో దళితులైన ఇస్సాపల్లి గంగారాం, ఇస్సాపల్లి రవి ప్రతాప్‌కు సంబంధించిన భూమిని విడిసిల పేరుతో కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. నాలుగు ఎకరాల భూమిని వీడిసి పేరున రిజిస్ట్రేషన్ చేసి అప్పజెప్పాలని వీడీసీ పెత్తందారుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయని వారన్నారు. ఈనెల19న తమ కుటుంబాలతో కలిసి గ్రామదేవత మైసమ్మ పండుగను చేసుకోవడానికి తమచుట్టాలతో కలిసి తమ వ్యవసాయ భూమిలో విందు చేసుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారన్నారు. దీన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ముందుగానే పసిగట్టి విడిసి సభ్యులను ప్రతి ఇంటికి ఇద్దరి చొప్పున దళితుల భూమి దగ్గరికి రావాలని హుకుం జారీ చేశారన్నారు. సుమారుగా వెయ్యిమంది వీడీసీ సభ్యులను తీసుకొచ్చి దళితుల పొలంపై దాడి చేయించి వారు ఏర్పాటు చేసుకున్న ఫినిషింగ్, జెండాలను తీసేశారన్నారు. విందులో పాల్గొన్న మిత్రులపై దాడిచేసి కొంతమంది చేతులు, కాళ్ళను విరగొట్టి వారి వాహనాల అద్దాలను పగలగొట్టి దళిత కుటుంబాలను అపారమైన ఆర్థిక నష్టం చేశారన్నారు. ఇదే విషయమై వేల్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు ఎవరిని అరెస్టు చేయకుండా విడిచిపెట్టారన్నారు. రెండు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు దళిత కుటుంబంపై ఎన్నోసార్లు దాడిచేసి వారు ఏర్పాటు చేసుకున్న ఫినిషింగ్ ను వెంటనే తొలగించాలని వీరి జీవనాధారమైన భూమిలో వేసుకున్న పంటలను చేతికి అందకుండా పాడుచేసి భూమిని కాజేయడానికి వారు ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారి జీవన ఆధారమైన భూమిని దళితులకు చెందే విధంగా చొరవ చూపాలని, దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి చేస్తున్న వీడీసీ సభ్యులను కఠినంగా శిక్షించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే క్రమంలోనే దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందు ఈ నెల 28 నుండి ఏప్రిల్ 2వరకు జరిగే నిరసన దీక్షల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజపంథా జిల్లా నాయకులు బి.దేవారం,, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలా వెంకటేష్, ఎంఆర్‌పీఎస్ నాయకులు ప్రమోద్, ప్రజపంథా సబ్ డివిజన్ కార్యదర్శి బి.కిషన్, నరేందర్, న్యాయవాది రాజేశ్వర్, గంగాధర్, ఇస్సాపల్లి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయడం హర్షనీయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సీసీ రహదారి నిర్మాణానికి ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషితో తొమ్మిది లక్షల రూపాయలను మంజూరు చేయడం హర్షనీయమని ఎంపిటిసి మారంపల్లి సుధాకర్, సర్పంచ్ చందర్ నాయక్ అన్నారు. శుక్రవారం ఇందల్‌వాయి తండాలో అభివృద్ధి చేయడానికి ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ 5 లక్షలు మంజూరు చేయగా, జిల్లా పరిషత్ నిధుల నుండి నాలుగు లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో తండాలోని సేవాలాల్ ఆలయం వద్ద, తండాలో పలుచోట్ల సీసీ రోడ్డు పనులను ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ ప్రారంభించినట్టు తెలిపారు. ఇందల్వాయి తండాకు 70 లక్షలతో చిన్న వాగు బ్రిడ్జి, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, ఇప్పటివరకు 15 లక్షల సిసి రోడ్, మూడు లక్షల సిసి డ్రైనేజ్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో తాండ అభివృద్ధి బాటలో నడుస్తుందని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో తండాఉపసర్పంచ్ సుధర్ నాయక్, తండా పెద్ద మనుషులు, మోహన్, సామ్యా నాయక్, రామచందర్, సీనియర్ నాయకులు పాశంకుమార్, ఆరటి రఘు పాల్గొన్నారు.



పనులు ప్రారభించిన ఎంపీపీ

సొంతగూటికి వలస బండి

- చెరుకుక్రషింగ్ ముగియడంతో వెనుదిరిగిన కార్మికులు
- నాలుగు నెలలుగా చెరుకు కోత, తరలింపుతో ఉపాధి





ఎడ్లబండ్లపై తిరిగివెళ్తున్న కార్మికులు

నవతెలంగాణ-గాంధారి

నాలుగు నెలల పాటు ఉపాధి పొందిన కార్మికులు.. పని పూర్తవ్వడంతో సొంత గూటికి కార్మికులు తిరుగుప్రయాణమైయ్యారు. తమ ఎడ్లబండిలతో పాటు తమ గ్రామాలకు తరలివెళ్లారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డిలో గల గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు నరకడం కోసం ఒప్పందం చేసుకొని రైతు పంట పొలాల్లో చెరుకు నరికి ఫ్యాక్టరీ తరలించి జీవనోపాది పొందిన వలస కార్మికులు తిరిగి తమ సొంత గ్రామాలకు పయణమైయ్యారు. గత నాలుగు నెలలుగా ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో ఉంటూ చెరుకు తోట పనులు ముగించుకుని సొంతగూటి బాట పట్టారు. గాంధారి మండల కేంద్రం గుండా శుక్రవారం పొద్దుపొద్దున్న రోడ్డు పక్కన బండ్లను ఆపుకొని విశ్రాంతి తీసుకుంటూ కనిపించగా నవతెలంగాణ పలకరించింది.

వారిది నారాయణఖేడ్ ప్రాంతమని.. సుమారు 500 జోడీలు అనగా 500 ఎడ్ల బండ్లను తీసుకొని ఉపాధి నిమిత్తం నవంబర్ నెలలో ఇక్కడికి వచ్చినట్టు తెలిపారు. స్థానికంగా అంతగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వలస రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

పనిలేక పొట్ట కూటి ఇక్కడ రావాల్సి వస్తుందని వందల సంఖ్యలో కుటుంబాలు వలసగా వస్తున్నామని మేము తిరుగు ప్రయాణం చేసి వెళ్లేంత వరకు పల్లెల్లో వృద్ధులు, చిన్నారులు మినహా ఎవరూ ఉండరని అన్నారు. తమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేకపోవడం వర్షాభావ పరిస్థితులు వెంటాడుతుండటంతో ఉపాధి దొరకడం లేదని అన్నారు. తెలంగాణ వస్తే రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతమైన నారాయణఖేడ్ అభివృద్ధి చెందుతుందని నాయకులు గొప్పలు చెప్పారు. కానీ కనీసం ఉపాధి కూడా చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను సకాలంలో చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను సకాలంలో చెల్లించాలని బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఎంపీడీవో సాజిద్ అలీ, ఎంపిఓ రామకృష్ణలకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులలో ఎక్కువ శాతం దళిత సామాజిక వర్గానికి చెందిన వారే ఉంటారు కాబట్టి పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అదనంగా నియమించిన సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ 8500 వేతనం చెల్లించాలని పిఎఫ్, ఏఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ డబుల్ బెడ్ రూమ్ దళిత బంధు పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆనంద్, రామకృష్ణ, పుట్ట శ్రీనివాస్ గౌడ్, నాగభూషణం, గణేష్, రాము, భాను గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ప్రజలది విడదీయలేని ఆత్మీయ బంధం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి



సభకు ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర ప్రజలతో మహారాష్ట్ర ప్రజలది విడదీయలేని ఆత్మీయ బంధమని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం జరగనున్న బీఆర్ఎస్ కాందార్ లోహ సభ విజయవంతాన్ని కాంక్షిస్తూ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ మోడల్‌ను వివరించే కరపత్రాలను జీవన్ రెడ్డి కాందార్ లోహ తాలూకాలోని లాట్యూర్ అలెగావు ఖండి, జవమ్ని, మంగళ్ సాంఘ్లీ, నందన్ వన్, ఔరాల్, చిక్లీ గ్రామస్తులకు పంచారు. కేసీఆర్ గారి సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని శుక్రవారం అహ్వానించారు. మహారాష్ట్ర లోని కందార్ లోహ నియోజకవర్గ పరిధిలోని చిక్లి గ్రామంలో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శివరాజ్ పాటిల్ ధోండ్గే,విజయ్ ధోండ్గే,స్థానిక బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వడ్ల కమ్మరుల సంఘం నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణానికి చెందిన వడ్ల, కమ్మరి సంఘానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నియోజకవర్గ అభివద్ధికి చేస్తున్న అభివద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ బోడ నరేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, ఆలయ పునర్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ తాటిపాముల నాగభూషణంగౌడ్, గ్రామపంచాయతీ కో ఆప్షన్‌మెంబర్ రాయినిగారి శ్రీనివాస్, బసవయ్య, పట్టణ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో

కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

- యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. పేపర్ లీకేజీకి కారకులైన కేటీఆర్ మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని, అసమర్థ టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనిత రామచంద్రన్‌లు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. అలాగే గ్రూప్-1 పేపర్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థి నేతలు నాయకులు కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా కలెక్టరేట్‌లోకి తోసుకుని రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. విద్యార్థులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

అనంతరం పోలీస్ స్టేషన్ విచ్చేసిన షబ్బీర్ అలీ విద్యార్థులను విడిపించి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కేటీఆర్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని పరీక్షలు రాసిన విద్యార్థులందరికీ 5లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలను రోడ్డులపాలు చేశారని మండిపడ్డారు. అయ్య నోటిఫికేషన్ ఇస్తాడు కొడుకు లీక్ చేస్తాడని ఎద్దేవ చేశాడు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్, యువజన కాంగ్రెస్ నాయకులు చందు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బికనూర్ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చీమర్ల సుధీర్ యువజన నాయకులు రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు భరత్, సోఫియాన్, రాకేష్ అశోక్, జీవన్, శీను తదితరులు పాల్గొన్నారు.

రెండు పడక గదులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు పడక గదుల ఇండ్ల కోసం శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు 151 దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 25, 27 తేదీల్లో దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. రెండు పడక గదులకు సంబంధించి ఇంతకు ముందు తెలిపినట్లుగా దరఖాస్తులకు కులం సర్టిఫికెట్ తప్పనిసరి కాదని, కులం సర్టిఫికెట్ లేకపోయినా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ నరేందర్, వీఆర్ఏలు బాలు, జ్యోతి, లక్ష్మణ్, సజావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కిషోర బాలికలకు పౌష్టకాహారం అందించాలి

నవతెలంగాణ-జుక్కల్/బోధన్

మండలంలోని పెద్దగుల్లా గ్రామంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్‌లో భాగంగా కిషోర బాలికలకు చిరుధాన్యాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారరు. సూపర్‌వైజర్ దేవకరుణ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రుక్మీనిబాయి విఠల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ..

బోధన్ : పట్టణంలోని రాకాసిపేట ఉర్దూ మీడియం పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ.. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు చిరుధాన్యాలతో చేసిన ఆహారం తీసుకుంటే వారికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. అనంతరం చిరుధాన్యాల వినియోగంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం.శ్రీనివాస్‌ప్రసాద్, టీచర్ రిజ్వానా, అంజుమ్, అంగన్వాడీ టీచర్ విక్టోరియా రాణి, లక్ష్మి, ఫాతిమా, బదరున్నీస, రుక్సానా, శేషమ్మ, సరోజ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

27న తైబజార్, మేకల సంతకు వేలంపాట

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి ఈనెల 27 న తైబజార్, మేకల సంత కోసం వేలం పాట ఉంటుందని సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గ్రామప్రజలు డిపాజిట్‌గా 10 వేల రూపాయలు గ్రామపంచాయతీకి చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

దుబ్బాకలో జెట్టక్క పండగ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని దుబ్బాక గ్రామమలో శుక్రవారం తెల్లవారుజామున గ్రామస్థులు, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జెట్టక్క పండగను చేసినట్లు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నూకల రమేష్ తెలిపారు.. ఈసందర్భంగా అయన మాట్లాడుతు పూర్వికులనుండి ఈ పండగ నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలోని పురుషులందరూ తెల్లవారు జామున ఇండ్లల్లోని పనికిరాని వస్తువులను పొలిమేరలో చెట్లకు, రహదారిపై పారేసి సూర్యోదయ సమయంలో తిరిగి వస్తారని తెలిపారు. మహిళలు లక్ష్మి దేవికి పూజలు చేసి తమ గ్రామంలోని దరిద్రంపోయి లక్ష్మి రావాలని కోరుకుంటూ మంగళ హారతులతో పురుషులకు స్వాగతిస్తుంటారని చెప్పారు. ఈరోజు గ్రామంనుండి ఇతర గ్రామాలకు ప్రయాణాలు సైతం నిలిపివేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శిరసు వెంకటేష్, ఉపసర్పంచ్ పిప్పెర ప్రతాప్ గౌడ్, కోతి శేఖర్ రెడ్డి, పెండ గంగాధర్, గోవర్ధన్ రెడ్డి, గున్నయ్య, లింబాద్రి, నరేష్ గౌడ్, విజేందర్ రెడ్డి, దినకర్, గోజురి సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

చిన్నఎడ్గిలో కంటి వెలుగు ముగింపు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని చిన్నఎడ్గిలో కంటి వెలుగు నాలుగు రోజులు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సర్పంచ్ శాలీనీబాయి పటేల్ వైద్యబందాన్ని సన్మానించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, యాదమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.